# పత్తి రైతులకు స్లాట్ బుక్ చేసే విధానంపై అవగాహన






బుధవారం 22 అక్టోబర్ 2025    పేజీలు : 10

# ఈ పెత్తందారీతనం ఇంకెన్నాళ్లు



అవమానాల నుంచి పుట్టిందే నా రాజకీయ ఆలోచన

గ్రామంలో ప్రజల అవస్థలు చూడలేక చలించిపోయా

మంచి చేసే వారిని అడ్డుకోవడం అన్యాయం

ప్రజలకు మంచి జరిగితే ఓర్వలేని వారు నాయకులా?

ప్రజల ఆశీర్వాదంతో అద్భుతాలు చేసి చూపిస్తా

అందోలులో హాట్ టాపిక్ గా మారిన ఒగ్గు సాయి కిరణ్ రాజకీయ అరంగేట్రం

అనతికాలంలోనే గ్రామస్తుల మనసుల్లో స్థానం

దీపావళి సందర్భంగా నేరడిగుంటలో ఇంటింటికీ టపాసుల కిట్ పంపిణీ

గ్రామంలో ప్రజలు పెత్తందారుల నీడలో పడుతున్న అవమానాలు చూడలేకనే మార్పు కోసం తాను రాజకీయ అరంగేట్రం చేయడానికి నిశ్చయించుకున్నానని ఒగ్గు సాయి కిరణ్ అన్నారు. ఆందోల్ మండలం నేరడిగుంట గ్రామంలో దీపావళి పండుగ సందర్భంగా ఒగ్గు సాయి కిరణ్ ఇంటింటికి టపాసులు, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఒగ్గు సాయి కిరణ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల విషయమై ప్రజా జ్యోతి ప్రశ్నించగా సాయికిరణ్ స్పందిస్తూ..



# నార్కోటిక్ డ్రగ్స్ తయారు చేస్తే కఠిన చర్యలు

నార్కోటిక్ డక్స్ తయారు వివరాలు అందించండి

సంగారెడ్డి, అక్టోబర్ 21 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి



జిల్లాలో ఏదైనా ప్రాంతాల్లో కానీ, ఇళ్లలో కానీ , ఫ్యాక్టరీలలో కానీ నార్కోటిక్ డ్రగ్స్ , సైకోట్రాఫిక్ సబ్ స్టెన్సిస్ వంటి డ్రగ్స్ తయారీ కార్యకలాపాలు ఉంటే జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టరుకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఔషధ నియంత్రణ శాఖ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ పి రాము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు . సమాచారం ఇవ్వడానికి టోల్ ఫ్రీ నెంబర్ 18005996969 తో పాటు, డ్రగ్ ఇన్స్పెక్టర్ కు సమా చారం అందించాలని ఆయన సూచించారు. మీ ఏరియాలో ఎవరైనా వ్యక్తులు డ్రగ్స్ విక్రయాలు చేస్తూ అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే సమాచారం అందించాలని వివరించారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఇలాంటి చెట్ట విరుద్ధమైన కార్య కలాపాలను గుర్తిస్తే నకిలీ, నాణ్యత లేని మందులను మార్కెట్లోకి రాకుండా నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు.




# దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని..

పారదర్శక రెవిన్యూ పాలనే లక్ష్యంగా పనిచేయాలి

విద్యార్థులకు కావలసిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

# శ్రీ భగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న గంగుల రజిని రామ్ రెడ్డి.



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 21:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల రజిని రామ్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా శివ్వంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా అనతి కాలంలోనే వెలుగొందుతున్న శ్రీ బగలాముఖి శక్తిపీఠం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు,జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా,ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారి ఉపాసకులు శ్రీ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గంగుల రజిని రామ్మోహన్ రెడ్డి దంపతులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిలుట్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుర్ర ఆంజనేయులు గౌడ్,సంద్ర సుదర్శన్,పెద్దపులి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ పెత్తందారీతనం ఇంకెన్నాళ్లు

అవమానాల నుంచి పుట్టిందే నా రాజకీయ ఆలోచన

గ్రామంలో ప్రజల అవస్థలు చూడలేక చలించిపోయా

మంచి చేసే వారిని అడ్డుకోవడం అన్యాయం

ప్రజలకు మంచి జరిగితే ఓర్వలేని వారు నాయకులా?

ప్రజల ఆశీర్వాదంతో అద్భుతాలు చేసి చూపిస్తా

అందోలులో హాట్ టాపిక్ గా మారిన ఒగ్గ సాయి కిరణ్ రాజకీయ అరంగేట్రం

అనతికాలంలోనే గ్రామస్తుల మనసుల్లో స్థానం

దీపావళి సందర్భంగా నేరడిగుంటలో ఇంటింటికీ టపాసుల కిట్ పంపిణీ





**అందోలు, అక్టోబర్21, (ప్రజా జ్యోతి):** గ్రామంలో ప్రజలు పెత్తందారుల నీడలో పడుతున్న అవమానాలు చూడలేకనే మార్పు కోసం తాను రాజకీయ అరంగేట్రం చేయడానికి నిశ్చయించుకున్నానని ఒగ్గ సాయి కిరణ్ అన్నారు. ఆందోల్ మండలం నేరడిగుంట గ్రామంలో దీపావళి పండుగ సందర్భంగా ఒగ్గ సాయి కిరణ్ ఇంటింటికి టపాసులు, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఒగ్గ సాయి కిరణ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల విషయమై ప్రజా జ్యోతి ప్రశ్నించగా సాయికిరణ్ స్పందిస్తూ.. గ్రామంలో రాజకీయాలకు అతీతంగా ఎవరైనా ప్రజలకు మంచి చేయడానికి ముందుకు వస్తే రాజకీయ కోణంలో నాయకుల అడ్డుకునే వైఖరి మంచిది కాదన్నారు. తాను ఇటీవల గ్రామంలోకి వచ్చినప్పుడు చిన్నప్పుడు చదువుకున్న పాఠశాలను సందర్శించానని, అక్కడ అధ్యాపకులు విద్యార్థుల కోసం ఏదైనా చేయాలని కోరగా తాను వెంటనే స్పందించి నోటు పుస్తకాలు, షూజ్ అందజేస్తానని హామీ ఇచ్చాను. కానీ గ్రామంలోని నాయకులు రాజకీయ దురుద్దేశంతో కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. గ్రామంలో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకుండా అడ్డుకున్నారు. మెడికల్ క్యాంపు నిర్వహిస్తే ప్రజలు రోగాలతో సస్తున్నారా? అని ఈసడించుకున్నారు. ఈ పరిస్థితులు తనను ఎంతగానో కలచి వేశాయని, ఇంకెన్నాళ్లు? గ్రామంలో ఈ పెత్తందారీతనం కొనసాగుతుందని తనను తాను ప్రశ్నించుకునేలా చేసిందన్నారు. ఇందుకోసం ఎవరో ఒకరు గట్టిగా నిలబడితే కానీ గ్రామంలో సమస్య సనసిపోదని భావించి తాను రాజకీయ అరంగేట్రం చేసేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అనుకున్నదే తడువుగా గ్రామంలో సేవా కార్యక్రమాలు మొదలుపెట్టి మార్పు దిశగా తన ప్రయత్నం సాగిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామంలో అభివృద్ధి అంటే ఎట్లా ఉంటదో చేసి చూపెడతా అని అన్నారు. మునుపెన్నడూ జరగని రీతిలో పనులు చేస్తానన్నారు. అహంకారంతో కాకుండా ప్రజల మనిషిగా వారికి అండగా నిలబడతానన్నారు. పెత్తందారీతనానికి గొడ్డలిపెట్టుగా మారి ప్రజల బాగోగులు చూసుకునే సేవకుడిలా ముందుకు వెలతానన్నారు. విజయోస్తు బిడ్డా సాయి కిరణ్ దీపావళి సందర్భంగా నేరడి గుంట గ్రామంలోని ప్రతి ఇంటికి, గ్రామపంచాయతీ పంచాయతీ పరిధిలోని మక్త గూడెం ప్రజలందరినీ కలిసి ఒగ్గ సాయి కిరణ్ టపాసులు పంచి దీపావళి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఇంటింటికి టపాసులు, మిఠాయిలు పంపిణీ చేసిన ఒగ్గ సాయి కిరణ్ కు ప్రజల నుంచి ఆశీర్వాదాలు వెల్లువెత్తాయి. నువ్వు తలపెట్టిన కార్యంలో విజయం సాధించాలి బిడ్డా.. నువ్ సల్లంగ ఉండాలి అంటూ అమ్మమ్మలు, తాతయ్యలు ఆశీర్వదించారు. పటాసుల కిట్ అందుకున్న చిన్నారులు థాంక్యూ సాయి అన్న అంటూ తమ ఆనందాన్ని వెళ్లబుచ్చారు. గ్రామంలో మంచి పనులు చేస్తూ అందరి ఆదరణ పొందుతున్న ఒగ్గ సాయి కిరణ్ వెంట గ్రామ యువకులు సైన్యంలా మారి మీవెంట మేముంటాం అంటూ మార్పు కోసం ప్రయత్నిస్తున్న సాయి కిరణ్ కు బాసటగా నిలుస్తున్నారు. గ్రామంలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు ఇటీవల గ్రామంలో బతుకమ్మ పండుగ ఒగ్గ సాయికిరణ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా 'నభూతో న భవిష్యత్' అన్న రీతిలో ఘనంగా జరిగింది. పండగ సందర్భంగా గ్రామంలోని మహిళా మనులందరికీ తన సొంత డబ్బులతో చీరలు పంచిపెట్టాడు. గ్రామంలోని చెరువు వద్ద భారీ స్టేజ్ ఏర్పాటు చేసి నిర్వహించారు. వినాయక చవితి, బతుకమ్మ, దీపావళి పండగల సందర్భంగా సాయి కిరణ్ తన ఉనికిని చాటుకున్నారు. గ్రామంలోని చిన్నారులు మొదలు పండు ముసలవ్వల దాకా అందరి నోట ఒగ్గ సాయికిరణ్ మాట వినబడుతూ గ్రామంలోనే కాదు మండల వ్యాప్తంగా ఒగ్గ సాయికిరణ్ రాజకీయ ప్రస్థానం హాట్ టాపిక్ గా మారింది. మార్పు దిశగా తన ప్రయాణం సాగిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న యువ కెరటమైన ఒగ్గ సాయి కిరణ్ తన ఆశయాల కడలిలో తీరం చేరాలని ప్రజా జ్యోతి మనస్ఫూర్తిగా కోరుకుంటుంది.

## పత్తి రైతులకు స్లాట్ బుక్ చేసే విధానం పై అవగాహన.



**అల్లాదుర్గం అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. పత్తి పంటను విక్రయించడానికి స్లాట్ బుక్ చేసే విధానాన్ని పత్తి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఏవో రాజేష్ తెలిపారు. మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం పత్తి రైతులకు పంటను విక్రయించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కపాస్ కిషన్ యాప్ ద్వారా పత్తి విక్రయించడానికి మొబైల్ ఫోన్లలో స్లాట్ బుక్ చేసుకోవచ్చని సూచించారు. ఈ యాప్ ద్వారా పత్తి అమ్మకానికి నిర్దిష్ట సమయం, దళారుల జోక్యం, రద్దీ నియంత్రణ, మార్కెట్ ఎంపిక, తదితర విధానాల వల్ల రైతులకు మేలు జరుగుతుందని పత్తి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విట్టల్ రావు తదితరులు ఉన్నారు.

## దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని ,

పారదర్శక రెవిన్యూ పాలనే లక్ష్యంగా పనిచేయాలి

విద్యార్థులకు కావలసిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 21** మెద్యూల్ లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని , విద్యార్థులకు కావలసిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు ఆదేశించారు. కౌడిపల్లి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ నగేష్ తహసీల్దార్ కార్యాలయంలో సమావేశ నిర్వహించి గ్రామ పాలన అధికారుల పనితీరు, ముఖ్యంగా గ్రామ పాలనాధికారులు సాదా బాయ్ నామ ఎంక్వైరీ పటిష్టంగా అమలు చేయాలని, తాసిల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు,అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యాలయ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో భూ సమస్యలపై పరిష్కారానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెద్యూల్ లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని , విద్యార్థులకు కావలసిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని అధికారులకు ఆదేశించారు. .ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మైపాల్ రెడ్డి తహసీల్దార్ కృష్ణ, డిప్యూటీ తాసిల్దార్ జహీర్ ,ఆర్ఐ శ్రీహరి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా సిందూర్ ఆధ్వర్యంలో యోగా తరగతులు నిర్వహణ. యోగ గురువు నారాయణ

**కల్హే ర్. 21.అక్టోబర్. టప్రజా జ్యోతిః** యోగును అభ్యసించే వారి కొరకు నిర్వహించిన 60 రోజుల శిక్షణ తరగతులలో యోగా టీచర్ ట్రైనింగ్ కోర్స్‌లో భాగంగా బదాలగౌన శ్వేతా 60 రోజుల యోగా శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి, యోగా టీచర్ ట్రైనింగ్ సర్టిఫికేట్‌ను పొందారు. విద్యార్థులలో యోగా ప్రాముఖ్యతను పెంపొందించడానికి, మానసిక ప్రశాంతతను సాధించడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేందుకు యోగా సిందూర్ సంస్థ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో సిందూర్‌లోని ఒక స్కూల్‌లో 5 రోజుల పాటు ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు యోగా ప్రాథమిక సూత్రాలు, శ్వాస నియంత్రణ, ఏకాగ్రత, మానసిక సమతుల్యత వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడనుంది. ఈ సందర్భంగా యోగా సిందూర్ వ్యవస్థాపకుడు యోగా నారాయణ గారు మాట్లాడుతూ "యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, అది జీవితానికి దారితీసే సాధన. యువతరానికి యోగా చేరవేయడం, వారిని శారీరకంగా




మానసికంగా దృఢంగా తీర్చిదిద్దడం యోగా సిందూర్ సంస్థ ప్రధాన లక్ష్యం" ప్రతి యువతి యువకులకు దోహదపడుతుంది

# రైతులు వరికొయ్యలను కాల్చొద్దు

**వరి కొయ్యలకు నిప్పుపెడితే రైతులకు నష్టం**
**భూసారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుంది**
**మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి**

**కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 21,** గతంలో వరి పంటలను కొడవళ్లతో మొదళ్ల దాకా కోసేవారు. రైతులకు పశువులు ఎక్కువగా ఉండటంతో గడ్డిని కుప్పలుకుప్పలుగా పశుగ్రాసం కోసం నిల్వ చేసేవారని మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి తెలిపారు. ప్రస్తుతం సాగు విధానంలో అనేక మార్పులు వచ్చాయి పశువుల సంఖ్య తగ్గిపోవడంతో యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు హార్వెస్టర్ మిషన్‌తో వరి పంటను కోసే సమయంలో పైకి కోయడం ద్వారా కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి. అవసరమున్న రైతులు గడ్డిని తీసుకెళ్తున్నారు దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరికొయ్యలను తగలబెడుతున్నారు దీనివల్ల అధిక నష్టాలు వచ్చే అవకాశముంది కాల్చడం ద్వారా భూసారం కోల్పోతుంది వరికొయ్యలను కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదు. కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమిసారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది ముఖ్యంగా పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, రైతుమిత్ర పురుగులు నశిస్తాయి. దీంతో పంట దిగుబడి సరిగా రాదు. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి. పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు, నెమళ్లు, తొండలు ఇలా అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉంది.దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. పొలాల గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలిపోవడంతో పర్యావరణానికి హాని కలుగుతుంది. ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు, కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలిపోయి ప్రమాదమూ ఉంది. కొయ్యలను నేలలో కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బనశాతం పెరిగి దిగుబడులు 5నుంచి 10శాతం వరకు అధికంగా వచ్చే అవకాశముంది.దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్పేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయి. ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుంది. సూపర్ ఫాస్పేట్ చల్లితే భూమిని చౌడు బారడం నుంచి తప్పించడమే కాక భూమిలో సేంద్రియ పదార్థాల స్థాయిని పెంచుతుంది. ఇలా చేయడం వల్ల నీటి నిలువ చేసుకునే సామర్థ్యం పెరిగి కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను వరకు ఎరువు తయారవుతుంది- మొక్కలకు 2శాతం నత్రజని(యూరియా)



4శాతం ఫాస్పరస్ అదనంగా అందిస్తుంది. నేలలో కరుగని మూలకాలనూ పంటకు అనుకూలంగా మార్చుతుంది. ఎనిమిది రోజులు ముందుగా దున్నాలి చాలామంది రైతులు వరినాటు వేసే సమయంలో మొదటిసారి దున్నుడుకు, రెండోసారి దున్నుడుకు మధ్య నాలుగు నుంచి ఐదురోజుల సమయం మాత్రమే తీసుకుంటారు. దీనివల్ల వరికొయ్యలు, గడ్డి త్వరగా కుళ్లిపోవు. ఇలాంటి సమయంలో పశువులను అందులో వదిలితే అటు, ఇటు తిరగడం, పొలంలో పేడ, మూత్ర విసర్జన చేయడం ద్వారా త్వరగా కుళ్లిపోయి భూసారంతోపాటు పంట దిగుబడి 5 శాతం పెరుగుతుంది. లేదంటే అందులోనే కలియదున్ని కనీసం ఎనిమిది రోజుల సమయం తీసుకుని రెండోసారి దున్నాలి. వీలైతే మొదటిసారి రోటోవేటర్‌తో దున్నితే గడ్డి, కొయ్యకాలు చిన్న, చిన్న ముక్కలుగా విడిపోయి మరోసారి దున్నినప్పుడు ఎలాంటి సమస్య ఉండదు.దున్నే ముందు ఎకరానికి క్వింటాలు సింగిల్ సూపర్ ఫాస్పేట్ చల్లితే వరికొయ్యలు, గడ్డి త్వరగా కుళ్లిపోతాయి. జీలుగ,పచ్చిరొట్ట విత్తనాలు వేసి ఏపుగా పెరిగిన తర్వాత కలియదున్నితే భూమి సారవంతంగా మారుతుంది. వరి కొయ్యలను తగలబెట్ట డం వల్ల గాలి, నేల కలుషితమవుతుంది. పంటలకు మేలుచేసే మిత్ర పురుగులు మరణిస్తాయి. దీంతో పంట దిగుబడి తగ్గుతుంది. వరి కొయ్యలను పొలంలో కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. మురిగిన కొయ్యలు ఎరువుగా మారడటంతో దిగుబడి పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు.

## పేకాట స్థావరం పై దాడి 08 మంది పై కేసు

:- సబ్ ఇన్స్పెక్టర్ నారాయణ

**కల్హే ర్. 21.అక్టోబర్. టప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లా లోని కల్హే ర్ మండలం లో సోమవారం రాత్రి మసన్ పల్లి గ్రామం లో మంగలి ప్రశాంత్ షేడు ముందు లైట్ కింద పేకాట ఆడుతున్నారు అని నమ్మదగిన సమచారం రావడం తో వెంటనే ఇంచార్జి సబ్ ఇన్స్పెక్టర్ నారాయణ , లక్ష్మణ్ హెడ్ కానిస్టేబుల్, సిబ్బంది కలిసి రైడ్ చేయగా 08 మంది పేకాట ఆడుతుండగా వారిని పట్టుకోవడం జరిగింది మరియు వారి వద్ద మొత్తం 2240 /- రూపాయలు సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. తర్వాత వారిని కోర్టు లో ప్రవేశ పెట్టడం జరుగుతోంది. మండలంలో ఎవరైనా పేకాట ఆడితే పోలీసు వారికి సమాచారం ఇవ్వండి, పూర్తి వివరాలు గోప్యంగా ఉంచబడును.

## గోవిజ్ఞాన రాష్ట్రస్థాయి పరీక్షలకు ఎంపికైన జూనియర్ కళాశాల విద్యార్థినిలు.



**అల్లాదుర్గం అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. తెలంగాణ ప్రాంత గో సేవ విభాగము ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోవిజ్ఞాన రాష్ట్ర స్థాయి పరీక్షలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య, అధ్యాపకులు శ్యామ్ రావు లు తెలిపారు. ఇటీవల మెదక్లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీ పరీక్షల్లో పాల్గొన్న కళాశాల విద్యార్థినీలు, సౌమ్య బైపీసీ , హేమలత సి ఈ సి లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు, పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలు లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని వారు ఆకాంక్షించారు.

## బొమ్మ రెడ్డి గూడెం లో శతాధిక వృద్ధురాలు మృతి



**అందోలు, అక్టోబర్ 21, (ప్రజా జ్యోతి):** అందోలు నియోజకవర్గ పరిధిలోని చౌటకూర్ మండలం బొమ్మరెడ్డి గూడెం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు జాదవత్ లాలీ బాయి105 సోమవారం నాడు మృతి చెందారు. లాలీ బాయికి నలుగురు కుమారులు ఉన్నారు. అందులో ఇద్దరు కుమారులు ఉద్యోగస్తులుగా విధులు నిర్వహించి పదవి విరమణ చేశారు. ఒకరు హాస్టల్ కామాటిగా, ఇంకొకరు బిహెచ్ఎల్ లో ఉద్యోగిగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందారు. లాలీ బాయి స్వాతంత్రం రాకముందు తాండలో నిరుపేద గిరిజనులను ఆదుకోవడంలో సహాయపడ్డారు. వారికి మనుమలు మనమరాలు మునిమనమరాలు ఉన్నారు. శతాధిక వృద్ధురాలు మరణించడంతో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ తాండ నాయకులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు నాయక్, శంకర్ నాయక్, రవీందర్ నాయక్, కుబ్యా, రాములు, రమేష్, హరిసింగ్ విశ్రాంత ఎంపీడీవో, ఖోల మారుతీ, సంగ్య, మీట్య, సురేష్, రాజు, మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, రమేష్, నందులాల్ తదితరులు సంతాపం తెలియజేశారు.